'జాగ్రత్త' అన్నాడు.

'వాడితేసి కాలు చితకొట్టుకోడం దానికి మనసా?'

'తగ్గ్లేదులెగండి.' అని పనిమనిషి ట్రంకు తాళికికి వ్రాడిన గోడబెల్లుని వ్రాడ్చి వెళ్ళింది.

'అస లేవ్రాయట?' అని అడిగింది సీత.

'ఏమో.'

'తండ్రి కేంపనో?'

'ఏమో.'

'ఉన్నవాళ్ళకి మల్లేనే వ్రుంది.'

'ఊ.'

'మరింకా ఎందుకు పెళ్లి కాలేదూ?'

'న న్నేమీ అడక్కు. నాకు నిజంగా ఏం తెలీదు. ఉస్. వాస్తోంది'

మాధవరావు, భార్య లోపలికెళ్ళారు. వంటింటి గుమ్మంలో ముందు పీటమీద కూర్చున్నాడు.

'ఆ గదిలో పెట్టాగా మీకూ డా?'

అతను లేచాడు. 'మీరు పదండి నే కాఫీ పట్టుకొస్తా.'

ఇంతలోకే రెండు ప్లేట్లూ తీసుకుని రాజమ్మ చకా వొచ్చింది. తనో పీటవాల్చుకు కూర్చుంది.

'మీరు బ్రెడ్ తినరా?'

'తినకూడదనేం లేదు.'

'తింటుంది' అన్నాడు మాధవరావు.

'పట్నంలో రోజూ పొద్దుటే ఆమ్లెట్ తింటాను. మీ కిష్టంలేదా?'

అలవాటైన ఆత్మీయతలా, వేగుగా కనపడదు. అందంగాలేని అలవాటైన ఆ గీతని చూడటం అతని కానందంగా వుంది. మనస్సుని పెంచి సంక్షిప్తపరచే అనుభూతి.—కుంకుడుకాయ పులుసు, నువ్వుగింజ,అంట్లుతోమినచోటు, వూడ్చిపోగేసినగది మూల, కాళ్ళుతుడిచిన పీచు, ఎడంచేతిపై వెగటు—తిలకించ డంలో సంతుష్టినిచ్చే రహస్యానుభవాలు.

'పక్క వేశాను నిద్రపొండి.'

'నువ్వూ పడుకో.'

'ఇల్లా ఎంతకాలం?'

సమాధానంలేదు.

'ఏమిటంటూరు జబ్బు?'

ఈ డాక్టరుకూడా హిస్టీరియా అంటాడు. వాళ్ళవాళ్ళకి రాస్తానంటే వొద్దంటుంది.

'దాని కేదేనా అయితే, నే నేదో చేశానను కుంటారు వూళ్ళో జనం.'

భార్య ఏమన్నా చేసిందేమో నన్న ఆలోచన వొక సారి మాధవరావుకి తట్టి, మెఱుపల్లే మాయమైంది.

'వూళ్ళో ఏమనుకుంటే ఎవరికి? నీ మనస్సు నాకు తెలుసు.'

అతని మోకాళ్ళమీద తల ఆనించి కూర్చుంది సీతారత్నం.

'నీకు చాలా కష్టం కలిగిస్తున్నా కదూ?'

'మీ కష్టంమాటో.'

